



# కొత్త సంవత్సరం ఎఫ్‌టాప్సి శుభారంభం

## రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, గవర్నర్ నరసింహన్‌లను కలిసిన ఎఫ్‌టాప్సి బృందం

మన తెలంగాణ/ హైదరాబాద్: ఎఫ్‌టాప్సి(ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ అండ్ ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ) 102వ వార్షికోత్సవం పూర్తి చేసుకుని 2019లోకి అడుగుపెట్టింది. ఈ సందర్భంగా ఎఫ్‌టాప్సి ప్రెసిడెంట్ అరుణ్ లుహారుకా ఆధ్వర్యంలోని ఎఫ్‌టాప్సి బృందం ఈనెల 23న రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలిసింది. రాష్ట్రపతి నిలయానికి ఎఫ్‌టాప్సి బృందం రామ్‌నాథ్ కోవింద్‌తో పది నిమిషాల పాటు సమావేశమైంది. ఈ భేటీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన అంశాలు చర్చకు వచ్చాయి. అలాగే కొత్త సంవత్సరం సందర్భంగా ఎఫ్‌టాప్సి బృందం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఇఎస్‌ఎల్ నరసింహన్‌ను కలిసింది. ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసింది. కొత్త సంవత్సరం తొలి రోజున ఎఫ్‌టాప్సి కాఫీ టేబుల్ బుక్ ప్రారంభోత్సవానికి గవర్నర్‌ను లుహారుకా ఆధ్వర్యంలోని ఎఫ్‌టాప్సి బృందం ఆహ్వానించింది. పరిశ్రమ, వాణిజ్య రంగాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రయాణం అంశాలతో ఈ పుస్తకం 'సెంటినరీ బుక్'ను రూపొందించారు. వచ్చే సంవత్సరాల్లోనూ గవర్నర్ నరసింహన్‌తో సత్సంబంధాలు కొనసాగించాలని ఎఫ్‌టాప్సి ఆశిస్తోంది. ఎఫ్‌టాప్సి ఐదుగురు సభ్యుల బృందంలో వైస్ ప్రెసిడెంట్ కరుణేంద్ర జాస్తి, సూరజ్ ప్రసాద్ అగర్వాల్, ఖ్యాతి నరవనె, సంతానం తదితరులు ఉన్నారు.